వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 211 | గురువారం
పేజీలు : 06 | వెల: రూ.5/- | మే 22, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## ధాన్యం సమస్యలపై..

### టోల్ ఫ్రీ నెంబర్ 18004253424

ధాన్యం కొనుగోలు సమస్యల సత్వర పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 18004253424 కు కాల్ చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర, సమాచారం,ఇబ్బందుల పరిష్కారానికి రైతులు టోల్ ఫ్రీ నెంబర్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

-వరంగల్ వాయిస్, వరంగల్



# త్వరలో బుల్లెట్ రైలు


2లో..

- సరికొత్త అధ్యాయానికి నాంది
- ఘనంగా వరంగల్ రైల్వే స్టేషన్ పునఃప్రారంభం
- కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ
- పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఇతర ప్రముఖులు
- వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని మోదీ

రాబోయే రోజుల్లో బుల్లెట్ రైలు తీసుకురావడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. ప్రయాణ ప్రమాణాల్లో భారతీయ రైల్వే సరికొత్త అధ్యాయానికి నాంది పలుకుతోందన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం రాజస్థాన్ లోని బికినీర్ నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో భూపతి రాజు శ్రీనివాస వర్మతోపాటు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. వీరితోపాటు రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కేఆర్.నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, రైల్వే అధికారులు పాల్గొన్నారు

-వరంగల్ వాయిస్, వరంగల్



## ముంపు తిప్పలు తీర్చండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- వర్ధన్నపేట ఎమ్మెల్యేతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన


2లో..


2లో..

## బీఆర్ఎస్ లో 'కవిత' వార్

- తండ్రి కేసీఆర్‌కు సంచలన లేఖ

# రైతన్నల అరిగోస

### కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
### ఆదుకోవాలంటున్న అన్నదాతలు


2లో..



## ఘనంగా హనుమాన్ జయంతి

### దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు

### వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా గురువారం హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాశీబుగ్గలోని సీతారామాంజనేయ స్వామి గుడిలో జరిగిన పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆంజనేయ స్వామి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, 20 వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా యూత్ అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్, మాజీ కౌన్సిలర్ ధూపం సంపత్, గోరంటల రాజు, మార్త ఆంజనేయులు, గుడి అధ్యక్షులు కూచన ఏకాంబరం, తోట బాలరాజు, ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

-వరంగల్ వాయిస్, కాశిబుగ్గ

# త్వరలో బుల్లెట్ రైలు



- సరికొత్త అధ్యాయానికి నాంది
- కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ
- ఘనంగా వరంగల్ రైల్వే స్టేషన్ పునఃప్రారంభం
- పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రముఖులు
- దేశ వ్యాప్తంగా 103 రైల్వే స్టేషన్లను వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని మోదీ
- విద్యుత్ దీపాల కాంతులతో జిగేల్ మంటున్న రైల్వే స్టేషన్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేశామని కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యత స్వీకరించినప్పటి నుంచి ఇతర దేశాలతో పోటీపడేలా అంతర్జాతీయ ప్రమాణాలతో రైల్వే స్టేషన్లను తీర్చి దిద్దుతున్నామన్నారు. దేశంలోని 1,300 రైల్వే స్టేషన్ లను లక్ష కోట్లతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లు ఉండగా ప్రస్తుతం మూడు రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేశామని, మిగతా రైల్వే స్టేషన్లను త్వరలో అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఆధునీకరణలో భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ కు పాతిక కోట్లు కేటాయించామని, అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ లో ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. రానున్న 30 సంవత్సరాల్లో అత్యాధునిక హంగులతో రైల్వేలను ఆధునీకరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## కాజీపేట జంక్షన్ కీలకం..: పొంగులేటి

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని మూడు రైల్వే స్టేషన్లను ఆధునికీకరించడం జరిగిందన్నారు. అందులో వరంగల్ రైల్వే స్టేషన్ ఉందన్నారు. రాష్ట్రంలోని మూడు రైల్వే స్టేషన్ లను ప్రారంభిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచంలోనే హైదరాబాద్ ఎలా అయితే అభివృద్ధి చెందిందో ఆ విధంగానే వరంగల్ నగరం కూడా అభివృద్ధి సాధించాలని అన్నారు. వరంగల్ చాలా ముఖ్యమైన నగరమని అన్నారు. ప్రధానంగా ఉత్తర భారత దేశానికి, ఉత్తర దక్షిణ ప్రాంతాలకు కాజీపేట రైల్వే స్టేషన్ జంక్షన్ పాయింట్ అని, డివిజన్ గా ప్రకటించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు.

## రైల్వే డివిజన్‌గా చేయాలి..: కడియం కావ్య

ఉత్తర, దక్షిణ భారతానికి ముఖద్వారంగా, రాష్ట్రంలో రెండో అతి పెద్ద రైల్వే జంక్షన్ అయిన కాజీపేటను రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఈ రోజు వరంగల్ ప్రజలకు ఒక శుభదినం అన్నారు. కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ను అన్ని హంగులతో ఆధునీకరించారన్నారు. ఇది నిత్యం రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు మౌలిక వసతుల కల్పనతో పాటు, ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్రధానంగా ఎస్కలేటర్లు, విశాలమైన పాద చారుల వంతెన, కళాత్మక శిల్పాలు, విశాలమైన ప్రాంగణం ఇతర వసతులు కల్పించడం జరిగిందన్నారు. రైల్వే శాఖ ద్వారా కాజిపేట బస్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలన్నారు.

## ఉట్టిపడే కళా వైభవం..: బండా ప్రకాశ్

శాసనమండలి ఉపసభాపతి బండ ప్రకాశ్ మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ.25.41 కోట్లతో తక్కువ కాలంలో కాకతీయ కళావైభవం ఉట్టిపడేలా తీర్చిదిద్దిన వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పర్చువల్ విధానంలో ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లకు మాత్రమే పునరుద్ధరణ చేయడం జరిగిందని, మిగిలినవన్నీ స్టేషన్లలో అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేయాలని కోరారు. వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న గూడ్స్ షెడ్డును విస్తరించాలని, దీనితో పాటుగా కాజిపేట్ రైల్వే స్టేషన్ లో కూడా వుడ్ షీట్ ఏర్పాటు చేయాలని, కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని కోరారు.

## రూ.425 కోట్లతో చర్లపల్లి టర్మినల్..: ఈటల రాజేందర్

పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లో సమపాళ్లలో అభివృద్ధి జరుగుతోందన్నారు. రూ.425 కోట్ల వ్యయంతో చర్లపల్లి టర్మినల్ ను అత్యాధునికంగా నిర్మించడం జరిగిందన్నారు. పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ మాట్లాడుతూ అమృత్ భారత్ స్కీమ్ కింద దేశవ్యాప్తంగా పునరుద్ధరణ చేసిన 103 రైల్వే స్టేషన్లలో మౌలిక సదుపాయాలు, సకల సౌకర్యాలు కల్పించి ప్రధానమంత్రి చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకొని దేశానికి అంకితం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఈ పథకం కింద 40 రైల్వేస్టేషన్లలో పునరుద్ధరణ చేయాల్సి ఉండగా అందులో పూర్తయిన మూడు స్టేషన్లను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.

## 'గంట' ఇంట్లో విందు..


వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభిస్తున్న సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆహ్వానం మేరకు వారి శివనగర్ లోని స్వగృహంలో విందు భోజనం చేశారు. అనంతరం వారిని శాలువతో సత్కరించి ఓరుగల్లు ఇలవేల్పు భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఉదయమే వరంగల్ వచ్చిన వీరికి గంట రవికుమార్ ఘన స్వాగతం పలికారు.



# రైతన్నల అరిగోస

**కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం**

**ఆదుకోవాలంటున్న అన్నదాతలు**



**వరంగల్ వాయిస్, మల్హర్ :** అకాల వర్షాలు అన్నదాతని నట్టేట ముంచాయి. గురువారం మధ్యాహ్నం నుంచి ఏకధాటిగా కురుస్తున్న వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. రవాణాకి సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలు సైతం వర్షార్పనం కావడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్లముందే నీటిలో తేలియాడుతుంటే ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో రైతన్నలు లబోదిబోమంటున్నారు. భారీ వర్షాలు కురుస్తున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాల వైపు కన్నెత్తి చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. మరో ఐదు రోజులు ఇదే పరిస్థితి ఉండే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికలతో రైతులు నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారు.





# ముంపు తిప్పలు తీర్చండి

◆ నగర మేయర్ గుండు సుధారాణి

◆ వర్ధన్నపేట ఎమ్మెల్యేతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాలనీలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం వర్ధన్నపేట నియోజక వర్గం పరిధిలోని 56 వ డివిజన్ జవహర్ నగర్ నాలా, పోచమ్మ గుడి ప్రాంతం, గోపాల్ పూర్ చెరువుతో పాటు 55 వ డివిజన్ నక్షత్ర కాలనీ ప్రాంతాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి క్షేత్ర స్థాయిలో డిసిల్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ తరపున ఈ ప్రాంతంలో డిసిల్టింగ్ చేపట్టి శానిటేషన్ వారిచే శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు. నగరం ముంపునకు గురికాకుండా డీసిల్టింగ్ చేపట్టినట్లు వెల్లడించారు. వడ్డేపల్లి మత్తడి నుంచి వచ్చే నాలా జవహర్ నగర్ వద్ద ముంపునకు గురికాకుండా చూడాలని, స్థానికుల కోరిక మేరకు గోపాల్ పూర్ చెరువు ప్రాంతంలో క్లీనింగ్ చేపట్టిన తర్వాత ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. 55 వ డివిజన్ నక్షత్ర కాలనీలో పర్యటించే క్రమంలో స్థానికులు పలు సమస్యలను మేయర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఇరువురు కాలనీ వాసులు ఐక్యంగా ఉండాలని, వీరి కోరిక మేరకు ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తిస్తారని, కార్పొరేషన్ నిధులతో డ్రైనేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్ కుమార్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ఈ శ్రీనివాస్, ఈఈలు రవికుమార్, సంతోష్ బాబు, డీఈలు రవి కిరణ్ రాజ్, కుమార్ ఏఈలు సతీష్, రాగి శ్రీకాంత్, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో 'కవిత' వార్

**తండ్రి కేసీఆర్‌కు సంచలన లేఖ**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీఆర్ఎస్ లో వార్ మొదలైంది. తండ్రి కేసీఆర్ కు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన లేఖ రాయడం ప్రకంపణలు సృష్టించింది. ఆరు పేజీలతో ఉన్న ఆ లేఖలో వరంగల్ సభలో కేసీఆర్ స్టేజ్ పైకి వచ్చే ముందు సీనియర్ నేతలు మాట్లాడి ఉండాల్సిందంటూ పేర్కొనడం వారి మధ్య దూరాన్ని పెంచుతోంది. 2001 నుంచి మన పార్టీలో ఉన్న వారు ప్రసంగిస్తే బాగుండేదని పేర్కొన్నారు. ధూంధాం కార్యకర్తలను ఆకట్టుకోవడంలో మనం విఫలం అయ్యాం అన్నారు. బీజేపీపై ఇంకా బలంగా మాట్లాడితే బాగుండేదన్నారు. దీంతో భవిష్యత్తులో బీజేపీతో కేసీఆర్ పొత్తు పెట్టుకుంటారని చాలా మంది ప్రచారం చేస్తున్నారన్నారు. నేను కూడా బీజేపీ వల్ల చాలా ఇబ్బంది పడ్డాను డాడీ అంటూ పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందేమో డాడీ అంటూ రాసుకొచ్చారు. మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా బీజేపీకి మద్దతు ఇచ్చామన్న మెసేజ్ కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లిందన్నారు. ఈ పొలిటికల్ సినారియోను అడ్రెస్ చేయడానికి స్పెసిఫిక్ ప్రోగ్రామ్స్ గైడ్ లైన్స్ ఇస్తారని అంతా భావించారు కాని అలా చేయలేదన్నారు. ఇప్పటికైనా ఒకటి, రెండు ప్లీనరీలు పెట్టాల్సిన అవసరం ఉందంటూ లేఖలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం



● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**వరంగల్ వాయిస్, తొర్రూర్ :** రాయపర్తి మండలం, మొరిపిరాల, ఆర్ఎస్ఆర్ కాలనీ గ్రామాలలో ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పర్యటించారు. మొరిపిరాల గ్రామంలో నూతనంగా సీసీ రోడ్డు పనులను స్థానిక ప్రజలతో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సురక్షిత మంచినీటి వాటర్ ప్లాంట్ ను స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. శివరాంపురం గ్రామస్తుల ఆహ్వానం మేరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ దుర్గామాత ఉత్సవాలలో స్థానిక నాయకులతో కలిసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు తీసుకురావాలన్నారు. రోడ్డు నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యతలో రాజీ ఎక్కడ రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు,ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులందరికీ అందిస్తామని, పథకాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు, అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని, రాబోయే స్థానిక సంస్థల గెలుపు లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, నాయకులు కుందూరు గోపాల్ రెడ్డి, ఓరిగంటి వెంకన్న పాల్గొన్నారు.

# కగార్ పేరుతో మారణ హోమం

■ ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలి
■ తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చత్తీస్‌గఢ్‌లో కేంద్ర ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరిట చేపట్టిన కాల్పుల ఘటనను భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యవాదులు ఈ మారణహోమాన్ని ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లా అబూజ్‌మఢ్ అడవుల్లో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు సహా 27 మందిని కాల్చిచంపిన విధానాన్ని ఆయన "దుర్మార్గం"గా వ్యాఖ్యానించారు. వెంకట్రాములు మాట్లాడుతూ, కేశవరావు వరంగల్ ఆర్ఇసీలో ఎంటెక్ చదువుతున్న సమయంలో విప్లవ సిద్ధాంతాలవైపు ఆకర్షితుడై అజ్ఞాతంలోకి వెళ్లారని, అనేక సంవత్సరాలు నమ్మిన సిద్ధాంతాల కోసం పని చేశారని తెలిపారు. మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధంగా ఉందని ప్రకటించినప్పటికీ, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు కేంద్రాన్ని ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని కోరినా, కేంద్రం పట్టించుకోకపోవడాన్ని "చెవిటివాని ముందు శంఖం ఊదినట్టు"గా ఆయన పేర్కొన్నారు.2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని అంతమొందిస్తామని కేంద్ర హోంశాఖమంత్రి ప్రకటించడాన్ని ఆయన నిరంకుశ, ఫాసిస్ట్ విధానంగా అభివర్ణించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమన్నారు, అయితే కేంద్రం మాత్రం వారిపై హింసను కొనసాగించడం విచారకరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, సాయుధ దళాలను వెనక్కి పిలిపించాలన్నారు. ఏ సమస్యకైనా పరిష్కారం చర్చల ద్వారానే సాధ్యమని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. చివరగా, నారాయణపూర్ ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తి ద్వారా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# ప్రజా ప్రభుత్వం గారడీ మాటలు

■ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు



**వరంగల్ వాయిస్, నడికూడ :** గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లుల విడుదలమై నడికూడ మండలానికి చెందిన మాజీ సర్పంచ్ ఊర రవీంద్రరావు గారు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, "ప్రజా ప్రభుత్వం" పేరుతో గారడి మాటలు చెబుతూ ఇటీవల పంచాయతీ పెండింగ్ బిల్లులు విడుదల చేశామని ప్రభుత్వం ప్రచారం చేసుకుంది. కానీ, వాస్తవంగా చూస్తే, ఇది ఎప్పటిదో అయినా ఎస్ డీఎఫ్ నిధులను విడుదల చేసి, ఎమ్మెల్యేల కార్యకర్తల చేతితో పనులు చేయించడమే జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి కోసం, జనాభా ప్రతిపాదికన అనేక నిధులు ముఖ్యంగా ఎస్ఎఫ్ సీ, ఎఫ్ఎఫ్ సీ, ఈజీఎస్, సీడీపీ నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు విడుదలయ్యాయి. ఈ నిధులతో గ్రామ సిబ్బందికి జీతాలు, వీధిలైట్లు, ఎల్ఈడీ లైట్లు, టైమర్లు, ట్రాక్టర్లు కొనుగోలు, అంతర్గత సీసీ రోడ్లు నిర్మాణం, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, స్కూళ్లలో టాయిలెట్లు, కాంపౌండ్ వాల్స్, ఇంటింటికి ఇంకుడు గుంతలు, మొక్కల నర్సరీలు, సీడీపీ ద్వారా త్రాగునీటి పైపులు, బోర్లు, కరెంట్ పోల్స్, పంచాయతీ భవనాలు మొదలైన పనులు పూర్తి చేశారు. ఇందుకోసం చాలా మంది సర్పంచులు అప్పులు తెచ్చారు. బంగారం కుదువ పెట్టారు. భూములు తాకట్టు పెట్టి అభివృద్ధి పనులు పూర్తి చేశారని ఆయన



చెప్పారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం 18 నెలలుగా పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా, గ్రామ అభివృద్ధిని పట్టించుకోకుండా దృష్టి మళ్లించిందన్నారు."బిల్లులు అడిగితే పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లడం, అరెస్టులు చేయడం తప్ప, గ్రామ అభివృద్ధి కోసం చేయాల్సిన కనీస చర్యలు కూడా తీసుకోలేదు. ప్రభుత్వం మాత్రం పెండింగ్ బిల్లులు విడుదల చేశామంటూ పత్రికల్లో ప్రకటనలు ఇస్తోంది. ఇది ప్రజాపాలన కాదని స్పష్టం చేశారు." ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న సీతక్కఇప్పటివరకు సర్పంచుల గురించి ఒక్కసారి కూడా ప్రకటన చేయలేదని ఆరోపించారు. "మీరు ప్రజాపాలన అంటే, స్థానిక ప్రజాప్రతినిధులైన వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను నిలబెట్టండి. గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించండి. అప్పుడు మాత్రమే మీరు చెప్పే ప్రజా పాలనకు అర్థం వస్తుంది," అని పేర్కొన్నారు. ఇకనైనా గ్రామాల అభివృద్ధిని కొనసాగించాలంటే పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందాలని ఆయన కోరారు.

# గుండేటికి టీడీపీ నేతల సంఘీభావం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలుగుదేశం పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గం తరపున కార్పొరేటర్ గుండేటి నరేందర్ ను కలిసి సంఘీభావం తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్, శిరబోయిన రాజు, తౌటం సంపత్ కుమార్, కాంద్రాతి రాజు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.

# నడికూడ తహసీల్దార్‌గా రవీందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ల బదిలీల్లో భాగంగా నడికూడ మండల తహసీల్దార్ గా గుజ్జుల రవీందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ గుండాల నాగరాజు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ కాగా, జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బుధవారం నడికూడ తహసీల్దార్ గా గుజ్జుల రవీందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. బదిలీపై వెళ్తున్న నాగరాజును డిప్యూటీ తాసిల్దార్, కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. అనంతరం నూతన బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ రవీందర్ రెడ్డిని డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు, సర్వేయర్, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం అందించి, శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు.

# భూమి అమ్మనందుకు అక్రమ కేసులు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన కొందరు పెత్తందారులు భూమిని అమ్మమంటే అమ్మను అన్నందుకు మూడు సంవత్సరాలుగా వేధిస్తున్నట్లు అదే గ్రామానికి చెందిన సురినేని విజయ్ రావు మీడియా ముందు తన భాదను వెల్లబోసుకున్నాడు. ఇలాంటి వేధింపులే గతంలో తన తండ్రికి జరుగగా ఆ వేధింపులకు భయపడి పక్షవాతంతో బాధపడుతున్నారని, అయినప్పటికీ ఇప్పటికీ అలాంటి వేధింపులే తనను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారని అన్నారు. గ్రామ శివారులో నాలుగు ఎకరాల 28 గుంటల భూమి ఉండగా దానిపై స్థానికంగా ఉండే బడా నాయకుల కన్ను పడిందని, భూమి అమ్మమంటే అమ్మనన్నందుకు వారి దగ్గర పనిచేసే వారితో స్థానిక రాజకీయ నాయకుల పలుకుబడి ఉపయోగించి అక్రమంగా కేసులు బనాయించారని అన్నారు. గతంలో 2023 నుంచి పర్వతగిరి పోలీస్ స్టేషన్ లో నాలుగుసార్లు ఫిర్యాదులు చేసిన సివిల్ ఇన్ మ్యాటర్ అని కేసులను కోర్టు వరకు వెళ్లకుండా చేశారని, సీపీ మెమో పంపించినా ఆర్టీఏ ద్వారా ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. ప్రస్తుతం పొలంలోకి వచ్చి గడ్డిని తీసుకు వెళ్తుంటే పొలంలో నుంచి వెళ్లమనగా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని బాధితుడు వాపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ప్రస్తుత పోలీస్ కమిషనర్, కలెక్టర్ చొరవ తీసుకొని ప్రత్యేక విచారణ చేయాలని బాధితుడు వేడుకుంటున్నారు.

# మాజీ ఎమ్మెల్యే చల్లా ఔదార్యం



**వరంగల్ వాయిస్, దామెర :** పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన ఔదార్యం చాటుకున్నారు. దామెర మండలం లాదెళ్ల గ్రామం శివారులో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. అటుగా వెళ్తన్న చల్లా ధర్మారెడ్డి గమనించి హుటాహుటిన తన కారు ఆపించి క్షతగాత్రులకు సాయం అందించారు. వివరాలను తెలుసుకోని స్వయంగా తన కారులోనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. చల్లా ధర్మారెడ్డి స్పందించిన తీరుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, మే 22, 2025

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**● గట్లకానిపర్తి శివాంజనేయ ఆలయంలో పూజలు**

**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా శివాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్వామివారికి అర్చన, అభిషేకం, చందనం, పుష్పాల తులసీదళాలతో అలంకరణ నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఇరుముడి కట్టుకొని, గ్రామమంతా సంకీర్తన చేస్తూ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధికి మాల విరమణ నిమిత్తం పాదయాత్ర ప్రారంభించారు. ఈ మహోత్సవానికి ఆలయ ప్రధాన అర్చకుడు గూడ వసుదేవమూర్తి, కన్య స్వామి ప్రజ్వాల్ తో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వైనాల సంతోష్ బాబు, వైనాల కుమారస్వామి, ఆలయ పూజారి విజయ్, రాయరాకుల లక్ష్మణ్, రాయరాకుల రాము, రాయరాకుల శ్రీనివాస్, రాయరాకుల రమేష్, వైనాల అనూప్ కుమార్, వొంటెల సురేష్, ముంజల సాయి కృష్ణ, ముంజల నన్విత్ తదితర భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ విధంగా గ్రామస్థుల కర్తవ్యభావం, భక్తి, ఆనందం మేళవించిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.

## మహా అన్నదానం




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ 19వ డివిజన్ వివేకానంద కాలనీ రోడ్డు నెంబర్ 2 లో కోతి విగ్రహం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణ భాస్కర్, మాజీ కార్పొరేటర్ భయ్యా స్వామి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గోరంట్ల మనోహర్, కొరవి పరమేష్, చిలువేరు శ్రీనివాస్, వేముల నాగరాజు, ములుక సురేష్, క్యాతం రంజిత్, చిలువేరు పవన్, బాల మోహన్, కత్తెరశాల భరత్, బొప్పరాతి నగేష్, బానోతు కిరణ్, గణిపాక సుధాకర్, దేవర ప్రసాద్, చిలగాని రమేష్, మార్త భాస్కర్, గుజ్జుల రాకేష్ రెడ్డి, సిలువేరు రాజు, క్యాతం రాజు, బాల రామ్మోహన్, కలివేలు శేషు, ఊరుగొండ రవీందర్, సిలువేరు రాజేష్, చిలువేరు సన్నీ, కుసుమ సారంగపాణి, వంగరి రాంప్రసాద్, వంగరి రవి, సాంబారి మల్లేశం, గోరంట్ల వరుణ్, కాశిబుగ్గ మిత్ర బృందం, లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్‌లో..



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :**శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ ముతినేని రామమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు వెలిదే ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరికీ, హనుమాన్ భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు గంగు దేవేందర్, స్థానిక పెద్దలు బజ్జూరి మోహన్ రావు, అంకాల శ్రీనివాస్, నరేష్, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, వనం బాబురావు, గుండు శివ, కొండోజు రాజేందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాటర్ బాటిల్స్ పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని రంగనాయక స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం జై సీతారాం పరపతి సంఘం ఆధ్వర్యంలో కొండగట్టు భద్రాచలం వెళ్లే హనుమాన్ స్వాములకు వాటర్ బాటిల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జై సీతారాం పరపతి సంఘం అధ్యక్షుడు వంగరి రవి, రంగనాయక స్వామి, ఆలయ ఈవో ఎన్ వెంకట్రావు, బాధ్యులు చిలుపూరి సురేష్, మౌటం శ్రీనివాస్, సుల్తానా సమ్మక్క, మంచాల సృజన, కోలా కవిత, పిట్టల కోటేశ్వర్, పల్లకొండ రాజమణి, గడ్డం భాస్కర్, కూరపాటి రవికుమార్, తదితరులు హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** హనుమాన్ జయంతి సందర్భముగా బట్టల బజార్ లోని శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి ఆలయంలోని ఆంజనేయ స్వామికి ఉదయం 9 గంటలకు పంచ కళశాలు, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద గోష్ఠి జరిగింది. జూలూరి పున్నారావు దంపతులు, యాద శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ ఈఓ ఏలాపాటి రత్నాకర్ రెడ్డి, చైర్మన్ పరాశరం శ్రీనివాసాచార్యులు తెలిపారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ హనుమాన్ జంక్షన్ సమీపంలోని హనుమాన్ దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ-రవి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు రామనామ స్మరణతో మారుమోగాయి. అనంతరం హనుమాన్ జంక్షన్ ఆటో స్టాండ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కార్పొరేటర్ ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆటో జంక్షన్ కమిటీ సభ్యులు పసునూరి శ్రీనివాస్, ఆమంచ సతీష్, దేవులపల్లి కాశి, దాసరి రంజిత్, మధుకర్, నరసింహారావు, రమేష్, జి.సతీష్, ఆనందాస్ హరినాథ్, నీలం సతీష్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 102 మంది స్వాములకు ఇరుముడి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** హనుమాన్ జయంతి సందర్భంగా ఉర్సులోని శివాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం పురోహితులు వెలిదె అనంతశర్మమూర్తి ఆధ్వర్యంలో విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 102 మంది హనుమాన్ స్వాములకు ఇరుముడి కట్టారు. ఇరుముడి కట్టుకున్న స్వాములు చాలామంది కొండగట్టు, భద్రాచలం, విజయవాడ తదితర పుణ్యక్షేత్రాలు బయలుదేరారు. మరికొందరు హనుమాన్ స్వాములు మూడు రోజుల క్రితం పాదయాత్ర చేస్తూ కొండగట్టు దేవాలయానికి బయలుదేరారు. శివాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి పాల్గొని పూజా కార్యక్రమాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది స్వాములతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా హనుమాన్ జయంతి వేడుకలు

**వరంగల్ వాయిస్, జనగామ :** వైశాఖ బహుళ దశమి, హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హనుమాన్ జన్మోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు మోహనకృష్ణ భార్గవ ప్రాతః కాల సేవతో మొదలుకొని నవకలశ స్థాపనలు, ఆరాధనలు, అభయాంజనేయ స్వామి వారికి విశేషంగా పంచామృత, ఫలరస, ఓషదులతో అభిషేకాలు జరిపారు. అనంతరం స్వామి వారికి చందన తమలపత్ర, పుష్ప, అష్టోత్తర శతనామార్చనలు ఘనంగా నిర్వహించారు, మహానీరాజనం, మహా మంత్రపుష్పం సేవాకాలం వైభవంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణం అంతా రామనామ, హనుమత్ సంకీర్తనలతో మారుమ్రోగాయి. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ హనుమ భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కల్పతరువుగా విద్య, బుద్ధి, బలం, ఆయుష్షు వర్చస్సు, యశస్సు, జ్ఞానం, ధైర్యం, సంపదలను ప్రసాదిస్తున్నాడని, సమస్త దోషాలను, గండాలను, ఆపదలను, బాధలను, గ్రహపీడలను తొలగిస్తాడని, చిరంజీవి అయిన హనుమ జన్మోత్సవ సందర్భంగా విశేషంగా ఆరాధనలు నిర్వహించినట్లు తెలిపారు. దేవాలయ నిర్వాహకులు ఈ కార్యక్రమంలో యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, యాదగిరి, మల్లారెడ్డి, తూముకుంట్ల హనుమారెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, వేణుగోపాల్ పాల్గొనగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు సేవించారు.



# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మల గీతాంబ**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కమ్యూనిటీ మధ్యవర్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మల గీతాంబా పిలుపునిచ్చారు. వరంగల్ లోని దయానంద్ కాలనీ, శాయంపేటలోని పోతన గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల మధ్య గాని, ఇద్దరు వ్యక్తుల మధ్య గాని వచ్చే వివిధ రకాల తగాదాలను కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయ రంగానికి సంబంధించిన సంస్థలు కాకుండా కమ్యూనిటీ మీడియేటర్లతో వివాదాలను పరిష్కరించడానికి గల కారణాన్ని న్యాయమూర్తి వివరించారు. కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో న్యాయమూర్తులు ఉండరు కాబట్టి అక్కడ ఒకవేళ వివాదం పరిష్కారం కానట్లయితే తిరిగి వివాదం కోర్టుకి వచ్చినప్పుడు కమ్యూనిటీ మీడియేటర్ల ముందు వ్యక్తులు మాట్లాడిన అంశాలు కోర్టుకు తెలియదు కాబట్టి నిస్పాక్షికమైన తీర్పు వెలువరించటానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ మీడియేషన్ విధానంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు ఆయా కమ్యూనిటీలకు సంబంధించిన పెద్దవారై ఉంటారు కాబట్టి వారి అనుభవంతో వివాదాలను పరిష్కరిస్తారన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఈ విధంగా కమ్యూనిటీ మీడియేషన్ లో పరిష్కారమైన వివాదాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లోక్ అదాలత్ అవార్డు జారీ చేయిస్తామన్నారు. ఈ అవార్డుకి అప్పీలు ఉండదని ఇది అంతిమమైన తీర్పు అని అన్నారు. కమ్యూనిటీ మీడియేషన్ లో వివాదాన్ని తీసుకురావడానికి కానీ, పరిష్కరించుకోవటానికి కానీ ఎటువంటి ఖర్చు ఉండదన్నారు. ఇక్కడి సేవలు అన్నీ ఉచితమేనని న్యాయమూర్తి తెలిపారు. వివాదంలో ఉన్న ఇరుపక్షాల వారితో సుహృద్భావ వాతావరణంలో మాట్లాడి వారి అంగీకారంతోనే రాజీకి ప్రయత్నిస్తారని అన్నారు. ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో సేవలు అందించిన మధ్యవర్తులను కోర్టులలో సాక్షానికి పిలవరాదని, మధ్యవర్తిత్వానికి సంబంధించిన అంశాలు గుప్తంగా ఉంచబడతాయని ఆమె భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎం.సాయికుమార్ ఆయా ప్రాంతాల కమ్యూనిటీ మీడియేటర్లు వడ్నాల నరేందర్, ధర్మపురి రాజగోవిందు, మార్గం యెల్లయ్య, మంతెన సునీత తదితరులు పాల్గొన్నారు.

# పురం మల్లయ్య కుటుంబానికి చల్లా పరామర్శ



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని తక్కళ్లపాడ్ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పురం మల్లయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందడం జరిగింది. గురువారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే గారి వెంట పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో మొలుగురి నర్సింహా రామయ్య మృతి చెందగా గురువారం మడికొండ బ్రదర్స్ వారి పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలువేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ బ్రదర్స్ వెంట నాయకులు బొచ్చు భాస్కర్, బొచ్చు బాబు, ఎండీ. నయీామ్ పాషా, కందుకూరి సాగర్, బొచ్చు సతీష్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి

**ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు**



**వరంగల్ వాయిస్, పరకాల :** గత మూడు రోజులుగా పరకాల చైతన్య మోడల్ స్కూల్ లో మండల విద్యాశాఖ అధికారి ఎస్. రమాదేవి అధ్యక్షతన జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని, ఆధునిక విద్యా విధానాలను పాటిస్తూ విద్యార్థులకు భోదించాలన్నారు. ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనం, నోటు బుక్స్ తో పాటు అన్ని రకాల సౌకర్యాలను విద్యార్థులకు కల్పిస్తుందని ఉపాధ్యాయులు ఈ విషయాలు ప్రచారం చేసి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు విద్యాభోదనలో నూతన మెలకువలపై స్టేట్ రిసోర్స్ పర్సన్ శ్రీధర్, ఎమ్మార్పీలు భిక్షపతి, రామన్న, మోహన్, ఆజాం, బాబు, లత, కీరవాణి తదితరులు శిక్షణ ఇచ్చారు.

# జీవజాతులను కాపాడాలి

**వన సేవ సొసైటీ సభ్యులు నిమ్మల శ్రీనివాస్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అంతరించిపోతున్న జీవజాతులను కాపాడాల్సిన నైతికబాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ జీవవైద్యాన్ని కాపాడాలని ప్రముఖ సామాజికవేత్త, వన సేవ సొసైటీ సభ్యులు నిమ్మల శ్రీనివాస్ అన్నారు. గురువారం అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రాణిపై జాలి, కరుణ చూపించాలన్నారు. వాటిని బ్రతకనిస్తూ జీవసమతుల్యాన్ని కాపాడినట్లయితే రాబోవు తరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతితో పాటు, పర్యావరణాన్ని అందించిన వారమవుతామన్నారు. పట్టణీకరణలో భాగంగా బహుళ అంతస్తుల భవనాలు వెలిశాక గతంలో ఉన్న పిచ్చుకలు అంతరించిపోతున్నాయని వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. వాటిని కాపాడటానికి చింతగట్టు గోశాల స్థాపకులు సర్జన రమేష్ గురూజీ ఈ మధ్యకాలంలో కృత్రిమ పిట్టగూళ్లు, వాటికి ఆహారం కోసం వరి కంకులు త్రినగరి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తనను కూడా భాగస్వామ్యం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలా ప్రతీ ఒక్కరు జీవరాసులను, పక్షి జాతులను రక్షించుకోవడానికి తమ వంతు బాధ్యతతో నిర్వహిస్తారని నిమ్మల శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, గణపురం :** గణపురం గ్రామ కాంగ్రెస్ శాఖ నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నకైంది. అధ్యక్షుడిగా ఓరుగంటి కృష్ణ, ఉపాధ్యక్షులుగా మామిండ్ల మల్లేష్ యాదవ్, పసునూటి శంకర్ లు ఎన్నికయ్యారు. ఇంకా ప్రధాన కార్యదర్శిగా ఎస్కే జానీ, సహాయ కార్యదర్శిగా మోటం రాజేష్, కోశాధికారిగా నాయకపు రఘుపతి, ప్రచార కార్యదర్శిగా నారగాని మోహన్ లు, కార్యవర్గ సభ్యులుగా ఆర్.సాంబయ్య, ఆర్.సంపత్, డి.శ్రీనివాస్, సీహెచ్.రాజు తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్.రాజేందర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వి.నారాయణ, డి.శంకర్, పి.రాజమౌళి, చోటేమియా, ఎం.శివశంకర్, ఎన్.దేవేందర్, కె.శ్రీనివాస్, డి.దుర్గయ్య, పి.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జీవవైవిధ్యాన్ని కాపాడుదాం

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జీవజాతి పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని ఏవీవీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు కోరారు. అంతర్జాతీయ జీవవైవిద్య దినోత్సవం సందర్భంగా గురువారం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రకృతిలో ఏ జీవి ఒంటరిగా బ్రతకడం సాధ్యం కాదన్నారు. ప్రకృతితో మనం సామరస్యంగా ఉన్నప్పుడే సృష్టి, సుస్థిర అభివృద్ధి జరుగుతుందన్నారు. మానవుని అత్యాశ, వికృత చేష్టలతో సకల జీవరాసులతో సందడిగా ఉండాల్సిన భూగోళం ఆందోళనలతో అల్లోకల్లోలమైపోతుందన్నారు. పచ్చదనంతో పరిడవిల్లే ప్రకృతి అందాలు కనుమరుగై, భూతాపంతో ధరిత్రి మొత్తం వేడెక్కుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కాలంలో జరగవలసినవి ఆ కాలంలో జరగక కాలాలన్నీ గతి తప్పిపోయి ప్రకృతి విలయతాండవం చేస్తోందన్నారు. ఇదంతా మానవుని స్వయం కృపారాధమే అన్నారు. నివాసం, ఆహారం కోసం పచ్చని చెట్లను నరకడం వల్ల ఆక్సిజన్ కరువై అలమటిస్తున్నామన్నారు. వాహనాల పొగ, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాల కాలుష్యం కారణంగా భూతాపంతో హిమనీ నదాలు కరిగి కన్నీరుగా ప్రవహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ మానవజాతి మనుగడకే మరణ మృదంగం వాయిస్తున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా మొక్కలను పెంచి కాపాడడంతోపాటు అంతరించిపోతున్న జీవజాతి పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కొడిమాల శ్రీనివాసరావు కోరారు.

# ఎల్ఈడి లైట్ అందజేత



**వరంగల్ వాయిస్, గణపురం :** హనుమాన్ జయంతి సందర్భంగా గణపురం మండల కేంద్రంలోని భక్తాంజనేయ ఆలయానికి బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు గాజర్ల చింటూ గౌడ్ ఎల్ఈడి లైట్ ను పురోహితులు వేణు అయ్యగారి చేతుల మీదుగా ఆలయానికి అందజేశారు.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, మే 22, 2025

## ఎంపీ ఈటలకు సన్మానం



**వరంగల్ వాయిస్, గణపురం :** ప్రధాని మోడీ గారు వర్చువల్ గా ప్రారంభించిన వరంగల్ రైల్వే స్టేషన్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్తున్న ఎంపీ ఈటల రాజేందర్ కు శాయంపేట మండలం మందారిపేట స్టేజి వద్ద, బీజేపీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో పూల గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాయరాకుల మొగిలి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవికిరణ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజ్, శాయంపేట మాజీ ఉపసర్పంచ్ కోడెపాక స్వరూప, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి లాడే శివ, సీనియర్ నాయకులు గంగుల రమణారెడ్డి, మోత్కూరి సత్యనారాయణ,మామిడి విజయ్, భూతం తిరుపతి, మేకల సుమన్, కోమటి రాజశేఖర్, కొప్పుల పెద్దమ్మతల్లి గుడి చైర్మన్, మూడేళ్ల పైడి, ముదిరాజ్ కుల పెద్దమనిషి దేవు పైడి, తేనేటి రామకృష్ణ, కుక్కల మహేష్, పోల్ మహేందర్, కుక్కల రమేషు, నిమ్మల రాజకుమార్, ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు భాషని నవీన్, కన్నెబోయిన రమేష్, మంద మధు, బత్తుల రాజేష్, చెక్క దినేష్, నూనె వెంకటేష్, యువమోర్చా నాయకులు మూడేళ్ల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పరకాలలో..



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మీదుగా సరస్వతీ పుష్కరాలకు కాలేశ్వరం వెళుతున్న నేపథ్యంలో గురువారం ఎంపీ ఈటల రాజేందర్ ను పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల అంబేద్కర్ సెంటర్ వద్ద ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతి లాల్, పరకాల రూరల్ మండలం అధ్యక్షుడు కాసగాని రాజ్ కుమార్, ఎర్రం రామన్న, చందుపట్ల రాజేందర్ రెడ్డి, కుక్కల విజయ్ కుమార్, సంగా పురుషోత్తం, చిర్ర సారంగపాణి, భాసాది సోమరాజు, ముత్యాల దేవేందర్, కుంట మల్ల గణేష్, ఆకుల రాంబాబు, ధర్నా సునీల్, కందుకూరి గిరిప్రసాద్, గాజుల రంజిత్, సారంగా నరేష్, పల్లెబోయిన భద్రయ్య, చంద్రిక అశోక్, ఆర్పీ సంగీత, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాధర్ రాజుకు కన్నీటి వీడ్కోలు



**వరంగల్ వాయిస్, హుజురాబాద్ :** రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కళాధర్ రాజ్ నిన్న హైదరాబాదులో తన కుమాడి ఇంటి వద్ద అనారోగ్యంతో మృతి చెందగా తన స్వగ్రామం హుజురాబాద్ మండలం చెల్పూర్ కు తీసుకురాగా ఆయన తయారు చేసిన శిష్యులు ఘన నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు మాట్లాడుతూ జమ్మికుంట బాయ్స్ హైస్కూల్లో ఉద్యోగం చేపట్టిన నుంచి మాలాంటి వందలాదిమంది క్రీడాకారులను తయారు చేసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పతకాలు సాధించి ఈ ప్రాంతానికి క్రీడారంగంలో విశేష ఖ్యాతిని తీసుకు రావడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులగా, రాజకీయ నాయకులు తయారు చేసిన ఘనత కళాధర్ రాజ్ కే దక్కుతుందన్నారు. అంతిమయాత్ర కార్యక్రమంలో సీనియర్ జాతీయ క్రీడాకారులు మార్కండేయ, రాజబాబు, సంపత్, అశోక్, కుమార్, ప్రభు, భిక్షపతి, శ్రీనివాస్, రఘు, మాధవ రెడ్డి, విక్రమ్, రహీం తదితరులు పాల్గొన్నారు.


# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**■ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, పరకాల :** గీసుగోండ మండల కేంద్రంలోని కొనయమాకుల రైతు వేదికలో గీసుగోండ, సంగెం మండలాల, 15,16,17 డివిజన్ల కు చెందిన 74 మంది లబ్ధిదారులకు 74లక్షల 8వేల584 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను గురువారం లబ్ధిదారులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామని,పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్షమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత సంక్షేమ పథకాలకి ఇస్తుందని, ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని అన్నారు. నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500రూ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ, రేషన్ కార్డులు పంపిణీ, భరోసా తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, పరకాల నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హనుమాన్ జన్మ దినోత్సవం సందర్భంగా గీసుగోండ మండలం కోనాయమాకుల గ్రామంలోని శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# సీఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి



**◆ మిల్లర్లు అలసత్వం వహిస్తే చర్యలు**
**◆ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**

**వరంగల్ వాయిస్, జనగామ :** వానాకాలం (ఖరీఫ్) 2024-25 సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ మిల్లర్లకు సూచించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలపై రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 2024 - 25 వానాకాలం సీఎంఆర్ లక్ష్యం (75.40) శాతంగా ఉందని పేర్కొన్నారు. అలాగే ఈ సీజన్లో (136867.080) మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతైందన్నారు. ఇందులో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) (91700.944) మెట్రిక్ టన్నులు కాగా (69248.894) మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తయిందన్నారు. మిగిలి ఉన్న ధాన్యం లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని మిల్లర్లను ఆదేశించారు. జిల్లాలో బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన రోజూవారీ లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సీఎంఆర్ లక్ష్యాలపై ఎవరైనా మిల్లర్లు అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం బస్తాల అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డీటీ సీఎస్ లు శ్రీనివాస్, దేవా, మిల్లు అధ్యక్షులు బెల్ది వెంకన్న, బజ్జూరి జయహరి, శ్రీధర్, తదితర రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ ఫీజులు పెంచడం సరైంది కాదు

**● ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర నేత గడ్డం నాగార్జున**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులు పెంచకుండా చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్ డీఎస్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బాగ్ లింగంపల్లిలోని ఓంకార్ భవన్ లో ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం గురువారం రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ.. బీ కేటగిరీ సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. డొనేషన్ల పేరుతో రూ. లక్షలు వసూలు చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్న కాలేజీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు ఫీజులు పెంచాలంటూ టీఏఎఫ్ఆర్సీ ముందు ప్రతిపాదనలు ఉంచాయని తెలిపారు. వాటిని తిరస్కరించాలని కోరారు. ఇప్పటికే ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు అధిక ఫీజులను వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ విద్యను పూర్తిగా వ్యాపారమయం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్య అందకుండా పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హతలేని వారితో కాలేజీలను నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. తనిఖీల సమయంలో కొందరు అద్దె అధ్యాపకులను ఏర్పాటు చేసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు వస్కుల మట్టయ్య, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాలోతు జబ్బార్

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com